www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 7 జనవరి 2025
5
తిరుపతి



ఎంఎస్ అగర్వాల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి -నాయుడుపేట

ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీని సీజ్ చేయాలని సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం అన్నారు. నాయకులు శివకవి ముకుందతో కలిసి సోమవారం ఫ్యాక్టరీ చుట్టుపక్కల గ్రామాలను సందర్శించారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఘటనపై కంపెనీ యాజమాన్యం తీరును ఆయన తప్పుపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మూడు సందర్భాల్లో ఇలాంటి దుర్ఘటనలు సంభవించాయన్నారు. కంపెనీ విషవాయువుల కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో 25 మందికి పైగా క్యాన్సర్ బారిన పడ్డారన్నారు. వ్యవసాయ భూములు సైతం కలుషితమయ్యాయన్నారు. కలెక్టర్ స్పందించి కంపెనీని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ : సిఎండి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపి.ఎస్పిడిసిఎల్) 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 7 నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్‌సి) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7, 8వతేదీల్లో విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్లోనూ, 10వతేదీన కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజుల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నేరుగానూ, తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరదారులు సూచనలు/ అభ్యంతరాలను వెల్లడించ వచ్చని తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్/ ట్యాబ్/ ల్యాప్టాప్ /డెస్క్ టాప్ లలో ఏపీఈఆర్సి లింక్ ద్వారా ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మీ కాళ్లు పట్టుకుంటా..

నా కాళ్లకు మొక్కొద్దు..

కుప్పంలో చంద్రబాబు వ్యాఖ్యలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, కుప్పం రూరల్

'నేను దేవున్ని కాదు... మీ లాంటి మామూలు మనిషిని.. కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి విజయదుందుబి మోగించారు.. మీరు మాకు దేవుళ్లు.. నమస్కారానికి ప్రతి నమస్కారం చేయాలే తప్ప, కాళ్లు పట్టుకోవడం, కాళ్లకు మొక్కడం నచ్చలేదు' అంటూ టిడిపి శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హితవు పలికారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరు చేరుకున్న చంద్రబాబు సోమవారం కుప్పం ద్రవిడ యూనివర్సిటీ హెలిపాడ్‌కు ఉదయం 11.45 గంటలకు చేరుకున్నారు. అయితే బాబు గెలిచిన తరువాత రెండోసారి కుప్పం పర్యటన. మొదటిసారి వచ్చినపుడు సన్మానించడం, కాళ్లకు నమస్కారం చేయడం కనిపించింది. అయితే రెండోసారి పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హుందగా కనిపించారు. బొకేలు ఇచ్చినా తీసుకోలేదు. శాలువాలు కప్పించుకోలేదు. కుప్పం నియోజకవర్గంలో చాలా మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు బాబు హెలిప్యాడ్ నుంచి బయటకు వస్తుండగా నమస్కారం చేయడం, కాళ్లకు మొక్కడం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పై విధంగా స్పందించారు. ఒక కార్యకర్త కాళ్లు పట్టుకోడానికి ప్రయత్నించగా, అతని కాళ్లే పట్టుకునేంత చేసి తన కాళ్లు మొక్కొద్దని చెప్పారు. కుప్పం ఆడిటోరియంలో స్వర్ణ కుప్పం విజన్ 2029ను ఆవిష్కరించారు. దాదాపు రెండు గంటలపాటు కుప్పం అభివృద్ధి ఏవిధంగా చేయదలచుకున్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు గుడిపల్లి మండలం నడిమూరు వద్ద పిఎం పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులతో ముచ్చటించి, వారు ఇచ్చిన టీ స్వీకరించి వారిని సంతోషపరిచారు. అనంతరం కుప్పం మండలం శీగలపల్లిలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. 'ఆరోగ్యం- పోషణ' స్టాల్స్‌ను పరిశీలించారు. వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, రాస్ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ విజయకుమార్ వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులను అభినందించారు. మూడు ఎకరాల్లో మిరప, వంకాయ, టమోటా, పసుపు, మునగ తదితర 25 రకాల పంటలను సాగు చేస్తుండటం గమనార్హం.

వందశాతం రాయితీతో సౌరఫలకలు

నడిమూరులో పిఎం సూర్యఘర్ సోలార్ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన చంద్రబాబు మాట్లాడుతూ కుప్పంలో ప్రతి ఇంటికీ రాయితీతో సోలార్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి వల్ల బిల్లు భారం తగ్గుతుందన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మొదట కుప్పం నుంచే అమలు చేస్తామన్నారు. కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్స్ అమర్చుతామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలని నిర్ణయించాం అన్నారు. సూర్యఘర్ ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ వస్తుందన్నారు. ఒక్కో కిలో వాట్ కు రూ. 30 వేలు చొప్పున రూ. 60 వేలు ఇస్తారు. అయితే రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తికి రూ. లక్షా 10 వేలు ఖర్చవుతుంది. దీనివల్ల నెలకు 200 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోగలిగితే 60 యూనిట్లు వాడుకుని మిగిలిన 140 యూనిట్లు గ్రిడ్ కు ఇవ్వొచ్చు. నాలుగైదు ఏళ్లు మీరు ఉత్పత్తి చేసిన కరెంటును గ్రిడ్ కు ఇస్తే మీరు వాడుకున్న కరెంటు ఉచితంతో పాటు, ఐదేళ్ల తర్వాత ఆ ప్యానెళ్లు మీ సొంతమవుతాయి. పైగా మీకు ఏడాదికి రూ.5 వేల వరకూ ఆదాయం వస్తుందన్నారు. ఖర్చు లేకుండా ప్యానెల్స్ పెట్టడంతో పాటు నిర్వహణ బాధ్యతలు డిపార్ట్ మెంట్ తీసుకుంటుంది. సోలార్ తో విద్యుత్ ఉత్పత్తి వల్ల ఇళ్లకు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వొచ్చన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రినీవా పూర్తి చేసి కష్ణా జలాలు కుప్పం నియోజక వర్గానికి తీసుకొస్తాము. రాబోయే కాలంలో కుప్పం మొత్తం ఎలక్ట్రికల్ సైకిల్స్ రాబోతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల మాదిరి చార్జింగ్ స్టేషన్లు పెడతాం అన్నారు.

రాత్రికి కుప్పంలోనే బస

7.45కు తన పర్యటనను ముగించుకుని కుప్పం ఆర్ అండ్‌బికి బస నిమిత్తం చేరుకున్నారు. రాత్రి అక్కడే ఉండి తెల్లారి ప్రజా సమస్యల ఫిర్యాదులను స్వీకరించనున్నారు. పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం అవుతారు. సోమవారం కార్యక్రమంలో ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ప్రభుత్వ విప్, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ జి.విద్యాధరి, కడప పీడీ వికాస్ మర్మత్, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, రాష్ట్ర ఎపిఎస్ఆర్‌టిసి వైస్‌చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ శాంతారాం, ఎంఎల్ఎలు ఎన్.అమరనాథరెడ్డి, గురజాల జగన్మోహన్, డాక్టర్ వివిఎం థామస్, కె.మురళీమోహన్, గాలి భానుప్రకాష్, కె.ఆదిమూలం, పులివర్తి నాని, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పాల్గొన్నారు.

తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి వస్తూ...

తెల్లారిన బతుకులు

భక్తులపై దూసుకెళ్లిన అంబులెన్స్
పాదయాత్ర భక్తులు ఇద్దరు మృతి
ఐదుగురికి తీవ్ర గాయాలు
తిరుమలకు వెళుతుండగా ఘటన

ప్రజాశక్తి - చంద్రగిరి

పెద్ద రెడ్డమ్మ (40)

లక్ష్మమ్మ (45)

వైకుంఠ ఏకాదశి దర్శనానికి పాదయాత్రగా వస్తున్న భక్తులపైకి 108 మృత్యురూపంలో పైకి ఎక్కింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళా భక్తులు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో తులసమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చంద్రగిరి పోలీసుల వివరాల మేరకు... గుండె పోటుకు గురైన రోగిని ఎక్కించుకొని మదనపల్లి నుండి 108 వాహనం తిరుపతి రుయా ఆస్పత్రికి వస్తున్న సందర్భంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో చంద్రగిరి మండలం, ఏ రంగంపేట సమీపంలో నర్సింగాపురం జాతీయ రహదారిపై అన్నమయ్య జిల్లా రామసముద్రం నుండి తిరుమలకు శ్రీవారి దర్శనానికి పాదయాత్రగా వస్తున్న శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చంపాలపల్లికి చెందిన పెద్ద రెడ్డమ్మ (40), శేగంవారిపల్లికి చెందిన లక్ష్మమ్మ(45) అక్కడికక్కడే మతి చెందారు. మరో ఐదుగురు కె.రెడ్డెమ్మ, వి.రెడ్డెమ్మ, యశోద, తులసమ్మ, రమేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చంద్రగిరి పోలీసులకు ప్రమాద ఘటన విషయం తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోలీసులు మతులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో బంధువులు తిరుపతి రుయా ఆసుపత్రికి చేరుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారిని దర్శించుకునేందుకు వెళుతూ తిరిగిరాని లోకాలకు వెళ్లారని బోరుమని విలపించారు. భక్తులను ఢీకొన్న 108 అంబులెన్స్ లోని గుండె పోటు రోగిని తిరుపతి నుంచి 108 వాహనం రప్పించి పోలీసులు ఆ వాహనంలో తిరుపతికి తరలించారు. మతదేహాలను పోలీసులు శవ పరీక్ష నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. తీవ్ర గాయాలు పాలైన ఐదుగురిలో తులసమ్మ పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. నలుగురు క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి బాగా ఉందని వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంఎల్ఎ పులివర్తి నాని ఫోన్ ద్వారా రుయా వైద్యులను కోరారు.

డయల్ యువర్ కమిషనర్

పండగ తరువాత పునరుద్ధరణ

సిపిఎంకు డిప్యూటీ కమిషనర్ హామీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, తిరుపతి (మంగళం)

సంక్రాంతి పండుగ తరువాత పునరుద్ధరిస్తామని డిప్యూటీ కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలకు ఫోన్ ద్వారా అందుబాటులో ఉండేలా 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని సిపిఎం ఆధ్వర్యంలో నెలరోజులుగా ప్రతి సోమవారం అర్జీ ఇస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ సంక్రాంతి పండుగ తరువాత పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. శెట్టిపల్లి ఇళ్లస్థలాలకు సంబంధించి కొనుగోలు చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని, సర్వేపల్లి రాధాక్రిష్ణ మున్సిపల్ హైస్కూల్‌ను అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కాలేజీగా ఏర్పాటు చేయాలని సిపిఎం ఇజల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.సుబ్రమణ్యం, నగర కార్యదర్శి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందజేశారు. సర్వేపల్లి రాధాకష్ణ మున్సిపల్ హైస్కూల్లో 560 మంది పైచిలుకు పిల్లలు చదువుకుంటున్నారని, వారికి పదవ తరగతి తర్వాత బయట వెళ్లి చదువుకోవాల్సిన పని లేకుండా అదే స్కూల్‌ను అప్గ్రేట్ చేసి జూనియర్ కాలేజీగా ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు ఇంటర్మీడియట్ వరకు చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

నగరంలో ఎక్కడైనా కూడళ్లు, ఫుట్‌పాత్‌లపై ఫ్లెక్సీలు, బోర్డులను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటు నిషేధం, టిడిఆర్ బాండ్ల పంపిణీపై టౌన్‌ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. దస్త్రాలన్నీ సక్రమంగా ఉన్న వారికే టిడిఆర్ బాండ్లు పంపిణీ చేస్తారన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఆర్.డి. సంజీవ్ కుమరన్, సబ్ రిజిస్ట్రార్ నీరజ పాల్గొన్నారు.

చెత్తసేకరణ పక్కాగా చేయాలి

వ్యాపార సముదాయాల నుంచి చెత్తసేకరణ కార్యక్రమాన్ని పక్కాగా చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలో అభివద్ధి పనులు, ఇంటింటి చెత్త సేకరణ, పన్నుల వసూళ్లు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వినతుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో సోమవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ లాగానే అన్ని హోటల్స్, వ్యాపార సముదాయాల వద్ద వేర్వేరుగా చెత్త సేకరణ చేయాలని అన్నారు. వేరు చేసిన చెత్తను అందరూ నగరపాలక సంస్థ సిబ్బందికి అందించేలా చూడాలని అన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న పార్కులను శుభ్రంగా ఉంచాలని అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 39 వినతులు అందాయి.

మా ఊరికి దారి చూపించండి

'మా ఊరికి దారి చూపించండి మహాప్రభో' అంటూ పాకాల మండలం మొగిరాల రెవెన్యూ గ్రామంలోని గెరికినెట్టు గ్రామస్తులు వేడుకొన్నారు. గానుగపెంట - మొగురాళ్ల రోడ్డు నుంచి గెరికినెట్టుకు వెళ్లే దారి మూసేశారన్నారు. గ్రామం ఏర్పడినప్పటి నుంచి దారి ఉండేదని, తాజాగా మూసేయడం వల్ల ఇబ్బందిగా మారిందన్నారు. గ్రామంలో ఉన్న ఓ ప్రైవేట్ వ్యక్తి ఆ దారిలో కంచె వేశారన్నారు. ఇటీవల ఇద్దరు చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి వీల్లేకుండా పోయిందన్నారు. కంచె తొలగించి దారి సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయ చంద్ర, తిరుపతి రూరల్ కార్యదర్శి కే సుమన్, నాయకులు చిన్నబాబు, యుగంధర్, గ్రామస్తులు బి జనార్ధన్, జానకమ్మ, గోవిందమ్మ, గుర్రప్ప నాయుడు, బాబు నాయుడు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 214 అర్జీలు

సుదూర ప్రాంతాల నుండి క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోని సమస్యలను జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని వచ్చే అర్జీదారులకు సంతప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్ రోజా రాణి అర్జీ దారుల నుండి వినతులను స్వీకరించారు. అర్జీదారుల వినతులపై మండల స్థాయి అధికారులతో అప్పటికప్పుడే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి అర్జీదారుడి సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. 214 అర్జీలలో రెవిన్యూ శాఖకు సంబంధించి 148 ఉన్నాయి.

కడప ఉక్కుకు నిధులివ్వాలి :సిపిఎం

తిరుపతి టౌన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కడప ఉక్కుకు నిధులు కేటాయించాలని, రాయలసీమ ప్యాకేజీ ప్రకటించాలని, ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో తిరుపతి కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. గతంలో ఆంధ్రరాష్ట్రానికి పదేళ్లపాటు ప్రతేక హోదా ఇస్తామని ప్రకటించిన బిజెపి, ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.సుబ్రమణ్యం, నగర కార్యదర్శి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమను 20వేల కోట్ల పెట్టుబడి అంచనాలతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పదేళ్ల క్రితం బిజెపి హామీ ఇచ్చి, ఇపుడు చేతులెత్తేసిందన్నారు. ఈ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు సుమారు రెండు సంవత్సరాలుగా కార్మికులు ప్రజలు పోరాడుతున్న విశాఖపట్నంకు ప్రధానమంత్రి రావడం అంటే ఆందోళనను అగౌరవపరచడమే తప్ప ఇంకొకటి కాదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని చెప్పి ఆంధ్రాలో ప్రధాని పర్యటించడం తెలుగువారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీయటమే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం మాధవ్ కష్ణ, పి బుజ్జి, ఏం నరేంద్ర, ఆర్ మల్లికార్జునరావు, ఎం జయంతి, పి రమేష్, వి ప్రభాకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె హామీలను నెరవేర్చాలి

తిరుపతి టౌన్ : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఏర్పాటై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రేణిగుంట ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ప్రాజెక్టు కార్యదర్శి ధనమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్‌వాడీలు 42 రోజుల పాటు సమ్మె చేసిన ఫలితంగా టిడిపి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెన్షన్ 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాగ్యలక్ష్మి, పాండురంగమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

టిటిడి వినాయకనగర్ క్వార్టర్స్‌లో ఆటల పోటీలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి టిటిడి వినాయకనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్వార్టర్స్‌లో నివాసం ఉండే కుటుంబ సభ్యులకు సంక్రాంతి సంబరాల ఆటలపోటీలను మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. మూడో రోజు ముగ్గుల పోటీలను మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. 13న బోగి పండుగ నిర్వహిస్తారు. ఈనెల 26న రిపబ్లిక్‌డే పురస్కరించుకుని విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు గోల్కొండ వెంకటేశం, దాసు, మధుసూదన్, చొక్కాలింగం పాల్గొన్నారు.

జనసేనదే భవిష్యత్ : ఆరణి

తిరుపతి సిటీ : జనసేన పార్టీని తిరుపతిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా డివిజన్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. సోమవారం ఉదయం ఓ హోటల్ లో జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలోని యాభై డివిజన్లలలో పార్టీని పటిష్టం చేస్తామన్నారు. సంక్రాంతి తరువాత డివిజన్ల వారీగా పర్యటించి డివిజన్ కమిటీల నాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్పోరేషన్ ఎన్నికలు ఏడాదిలో వచ్చే అవకాశం ఉన్నందున ఆ సమయానికి జనసేన అన్నివిధాల సిద్ధంగా ఉండేలా తయారు చేస్తామని ఆయన చెప్పారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో ప్రజాబలంతో ఎన్డీఏ కూటమి విజయదుందుభి మోగించడం ఖాయమని ఆయన తెలిపారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు అనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర బిజేపీ అధ్యక్షులు నిర్ణయిస్తారని ఆయన చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరి ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకులు వెంకటేశ్వర్లు, ఆరణి శివ, ఆరణి మదన్, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్ స్థాయి సభలో మాట్లాడుతున్న ఆరణి శ్రీనివాస్

కల్యాణ 'మంట'పాలు

పెళ్లంటే బాడుగ రూ.4 లక్షల పైమాటే..
టిటిడి మండపాల్లోనూ కాంట్రాక్టర్ల దోపిడీ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'శ్రీరస్తు... శుభమస్తు...కల్యాణమస్తు' ఇది పెద్దల దీవెన. ప్రతి ఒక్కరూ ఎప్పటికైనా ఒక ఇంటివారు అవ్వాల్సిందే. కానీ ప్రస్తుత కాలంలో పెళ్లి ఖర్చంటేనే భయం గొల్పుతోంది. పేదలు, సామాన్యులకు తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన టిటిడి కల్యాణ మండపాలు సైతం, లక్షలాది రూపాయలను వసూళ్లు చేస్తున్నాయి. గతంలో ఉన్నవాటికే తూతూమంత్రంగా మరమత్తులు చేసి 20, 30 రెట్లు అధికంగా అద్దెల పేరుతో వసూళ్లు చేస్తుండడం శోచనీయం. టిటిడి కల్యాణమండపాల అద్దె శుభకార్యాలు చేసుకునే వారి గుండెల్లో మంట పుట్టిస్తుండడం గమనార్హం.

చిన్నపెద్ద, ధనిక, పేద అని తేడా లేకుండా పెళ్లిళ్లను తమకున్నంతలో గొప్పగా చేసుకుని, పది మందికి కడుపు నిండా అన్నం పెట్టాలని భావిస్తారు. కలియుగ దైవంగా చెప్పుకునే ఆ దేవదేవుని చెంత పెళ్లి చేసుకోవడం అదృష్టంగా భావిస్తారు. అనేక మంది సెలబ్రెటీలు సైతం తిరుమల, తిరుపతి వేదికగా పెళ్లిళ్లు చేసుకున్న ఘటనలు అనేకం. అంతటి ముఖ్యమైన ప్రదేశం తిరుపతిలో పెళ్ళిళ్లు చేసుకోవాలని అనేక మంది భావిస్తారు. కొంత మంది దీన్ని మొక్కుగా పెట్టుకుంటారు. లక్షల భారం వివాహ ఖర్చులు మోయలేని సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు అతితక్కువ ఖర్చుతో వివాహ వేదికలను ఇచ్చేందుకు టిటిడి పలు చోట్ల కల్యాణ మండపాలను నిర్మించింది. తిరుపతి కేంద్రంగా శ్రీనివాస కళ్యాణమండపాలు, శ్రీపద్మావతి కళ్యాణమండపాలను నిర్మించి, శ్రీనివాసాలో 4 బ్లాక్‌లు, పద్మావతిలో 3 బ్లాక్‌లను ఏర్పాటు చేసింది. గతంలో వీటి అద్దెలు 5, 6 వేలు రూపాయలు మాత్రమే ఉండేది. ఇటీవల కాలంలో టిటిడి డబ్బే ధ్యేయంగా, వ్యాపారదృక్పథంలో వ్యవహరిస్తోందని విమర్శలకు తావిస్తోంది. శ్రీనివాసా, శ్రీపద్మావతి కల్యాణమండపాలను కొంత మరమత్తులు చేసి, సెంట్రల్ ఏసి ఏర్పాటు చేశారు. ఇంకేముంది ఒక బ్లాక్ లక్షన్నరకు పెంచేశారు. అంతా ఆన్‌లైన్ సిస్టమే. అయినా అక్కడ సౌకర్యాలు మాత్రం అరాకొరే. దీనికి తోడు కల్యాణమండపాల్లో డెకరేషన్, బోజనాలు ఏర్పాటు, కళ్యాణవేదిక అలంకరణ, పనివాళ్లను ఏర్పాటు చేయడం అంతా అక్కడే తిష్టేసిన కాంట్రాక్టర్ల ఆదీనంలోనే ఉంటోంది. బయటనుంచి వేరే వ్యక్తులు వస్తే ఒప్పుకోరు. అలాగని వారు ధరలు తగ్గించరు.

దీంతో టిటిడి కల్యాణ మండపాల్లో పెళ్లి అంటే కనీసం 7 నుంచి 10 లక్షల రూపాయలు వ్యయం తప్పనిసరి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు అన్ని లక్షల వెచ్చించి పెళ్లిళ్లు చేయాలంటే అప్పులు చేయక తప్పడం లేదు. కల్యాణమండపాలకు ఇన్‌చార్జిగా ఓ సూపరింటెండెంట్ స్థాయి అధికారి, నలుగురు సిబ్బంది ఉన్నా కనీస సౌకర్యాలపై కూడా దృష్టి పెట్టకపోవడం గమనార్హం. పైగా డెకరేషన్, లైంటింగ్స్, క్యాటరింగ్ ఇతరత్రా కాంట్రాక్టర్లతో కుమ్మక్కవుతూ, రూములు, శుభ్రత, ఆఖరికి పాత్రలు శుభ్రం చేసే పనికి సైతం అక్కడ ముందే అనుకున్న గ్రూప్‌కే పనులు అప్పగించాలి. బయటవారు వస్తే ఇక గొడవే. పైగా ఐదారుమంది మహిళలు ఉన్న గ్రూప్‌కు ఒక పెళ్లికి కనీసం 30వేలు చెల్లించాల్సిందే. మానవసేవయే మాదవ సేవ, ధర్మాన్ని కాపాడండి అదే మిమ్మల్ని కాపాడుతుంది అని చెప్పే టిటిడి అధికారులు కల్యాణమండపాల దోపిడీని నివారించి, అద్దెలను తగ్గించి, అందరికి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

భూ ఆక్రమణలు తొలగించండి: సిపిఎం

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఓబుల రాజు కండ్రిగలో భూ ఆక్రమణలను తొలగిం చాలని కోరుతూ రెవెన్యూ అధికారు లకు సిపిఎం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్, పిచ్చాటూరు మండల నాయకులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గోవర్ధనగిరి రెవెన్యూలో సర్వే నంబర్ 66, 67 లలో దళితులకు 2011లో సుమారు 40 కుటుంబాలకు పైగా అప్పటి ప్రభుత్వం డీకేటి పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ భూములకు వెళ్లేందుకు లింకు బాటను ఏర్పాటు చేసి ప్రతి లబ్ధిదారులకు పట్టాలతో పాటు భూమి కొలతలు, ఎఫ్ఎంబి కూడా ఇచ్చినట్లు వారు తెలిపారు. గోవర్ధనగిరికి చెందిన వైసిపి నాయకుడు పురుషోత్తమ నాయుడు, ఆయన కుమారుడు బాలాజీ నాయుడు దారిని ఆక్రమించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆక్రమణలు తొలగించాలని తహశీల్దారును కోరారు. స్పందించిన తహశీల్దారు రమేష్ బాబు మాట్లాడుతూ సర్వేయర్, విఆర్ఓను పంపించి సర్వే చేయించి బాట ఆక్రమణలు తొలగిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రామచంద్రారెడ్డి, నారాయణ వనం మండల నాయకులు ముని శంకర్ , ఓబుల్ రాజు కండ్రిగ దళితులు మాతయ్య , మణికంఠ, రమేష్ బాబు, మురళి సురేష్ పాల్గొన్నారు.

కబ్జా భూములు అప్పగించకుంటే చర్యలు..

రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే హెచ్చరిక

కోట : పేదల భూములను సొంతం చేసుకున్న భూస్వాములు స్వచ్ఛందంగా తిరిగి ఇవ్వాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. కోట మండలంలోని కేశవరం పంచాయతీ పరిధిలో రైతు భరోసా కేంద్రం వద్ద స్థానిక టీడీపీ నాయకులు చాపల శ్రీనివాసులు, చిట్టేటి నాగూరయ్య, వేణు, కోటి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఈ రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికంగా ఇంటి నివాస స్థలాల కోసం అధికారులకు అర్జీలు అందించారు. భూ సమస్యలపై అర్జీలను అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి,పలు శాఖల అధికారులు, తహశీల్దారు కే జయ జయ రావు, ఎంపిడిఓ వై వేణు, రెవెన్యూ సిబ్బంది, సీనియర్ టిడిపి నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్, స్థానిక కేశవరం టిడిపి నాయకులు చాపల. శ్రీనివాసులు, వేణు,కోటి, చిట్టేటి నాగురయ్య, భూపతి, ఎంపిటీసీలు షేక్ సంసుద్దీన్, దారా సురేష్, నారాయణ, బందిల రఘురామ్, వాకా విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూదనం బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కోటలో సమస్యలు వివరిస్తున్న ప్రజలు

కెవిబిపురం: గ్రామాల భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తిమ్మసముద్రం గ్రామ పంచాయతీలో టీడీపీ సీనియర్ నేత స్థానిక సర్పంచ్ దొరబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, దొరబాబు నాయుడు మాట్లాడుతూ కేవీబీపురం మండలంలో డీటీగా పనిచేసిన అనుభవం తహశీల్దారు కు వుందని, ఏ సమస్య ఉన్నా వెంటనే గుర్తించి ప్రజలకు న్యాయం అందించే వ్యక్తి తహశీల్దారు అన్నారు. గ్రామస్తుల ఫిర్యాదులు పరిశీలించి పరి ష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, సర్పంచ్ దొరబాబు నాయుడు మాజీ సర్పంచ్ బొర్రా జయమ్మ , తిరుపతి పార్లమెంట్ పాలఏకరి కన్వీనర్ వెంకటకృష్ణయ్య , తిమ్మసముద్రం ఆయకట్టు ప్రెసిడెంట్ శివయ్య నాయుడు , వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి , డైరెక్టర్లు వీరా రెడ్డి , వెంకటేష్ నాయుడు , బొర్రా శేఖర్ రెడ్డి గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

కెవిబిపురంలో

క్రైం న్యూస్

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి.-యర్రావారిపాలెం: చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన యర్రావారి పాళెం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని బోడెవాండ్లపల్లి గ్రామ పంచాయతీ సమీపంలోని చిన్నప్ప చెరువులో పడి తోటి దళిత సామాజిక వర్గానికి చెందిన కమల వెంకటరమణ (49) చేపలు వేటకు వెళ్లాడు.. ప్రమాదవశాత్తు చెరువులో పడి సోమవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్లేడ్ బ్యాచ్ హల్‌చల్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో బ్లేడ్ బ్యాచ్ హల్‌చల్ చేసింది. ఓ వ్యక్తిని గాయపరిచి నగదు దోచుకెళ్లిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి గోవిందరాజు స్వామి ఆలయం మాడవీధులలో వెంకటేష్ పూల మాలలు దుకాణం నడుపుకుంటున్నాడు. సోమవారం ఉదయం కొంత మంది బ్లేడ్ బ్యాచ్ అక్కడికి చేరుకుని వెంకటేష్‌ను బెదిరించారు. బ్లేడ్‌తో దాడి చేసి అతని వద్ద ఉన్న కొంత సొమ్మును దోచుకెళ్లారు. గాయపడిన వెంకటేష్‌ను స్థానికులు గుర్తించి రుయాస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఈస్ట్ పోలీసులు రుయాస్పత్రికి చేరుకుని, బాధితుడుని ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి తిరుపతి సిటీ: తిరుపతి కూరగాయల మార్కెట్లో జరిగిన హత్య కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అదుపులో తీసుకున్నట్లు ఈస్ట్ సిఐ రామకృష్ణ తెలిపారు. స్థానిక ఈస్ట్ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత డిసెంబర్ 31న ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వద్ద హత్య చోటుచేసుకున్న విషయం విదితమే..ఎస్ఎంఎస్ ట్రేడర్స్ యజమాని మహబూబ్ బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి పాల వీధికి చెందిన ఏ1 నిందితుడు మర్రికుంట రుద్ర, ఏ2 చిన్న బజారు వీధికి చెందిన మర్రికుంట కళ్యాణ్ కుమార్, ఏ3 పూల వీధికి చెందిన మర్రికుంట యశ్వంత్ కుమార్‌ను సోమవారం ఉదయం జయశ్యామ్ థియేటర్ సమీపంలో అదుపులో తీసుకున్నామని సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి ద్విచక్రవాహనం, కత్తిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుల అరెస్టుకు కృషి చేసిన పోలీస్ సిబ్బంది ఆయన అభినందించారు.

రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

నూతనంగా ఎన్నికైన రెవెన్యూ అధికారుల సంఘం

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి): తిరుపతి రెవెన్యూ డివిజన్ చంద్రగిరి మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలు సోమవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. సోమవా రం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులు గా కె సిద్ధయ్య, ఉపాధ్యక్షులుగా పి విష్ణువర్ధన్, కార్యదర్శిగా కె యజ్ఞశ్రీ, సంయుక్త కార్యదర్శిగా ఎన్ గిరి, కోశాధికారిగా బి రెడ్డి ప్రసాద్‌ను గ్రామ రెవెన్యూ అధికారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏక గ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ రెవెన్యూ అధికారుల కు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

ప్రమాదకరంగా స్నాన ఘట్టం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు స్నానాలు ఆచరించేందుకు స్వర్ణముఖిలో అధికారులు స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. అయితే అక్కడ అధికారులు సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో భక్తులకు భద్రత లేకుండా పోయింది. ఇసుక పైపులను ఏర్పాటు చేశారు. ప్రమాదవశాత్తు నదిలోకి జారిపోకుండా ఎలాంటి ఏర్పాటు చేయలేదు. ఇటీవల ఒక వృద్ధ నదిలో పడి దుర్మరణం చెందారు. అయినా అధికారులు భద్రతా చర్యలు తీసుకోలేదు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులు భారీ సంఖ్యలో రానున్నారు. స్నాన ఘట్టానికి వెళ్లే దారిలో పడిపోయే ప్రమాదం వుంది. అధికారులు స్పందించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

రవీంద్రకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రవీంద్ర బాబును శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. రవీంద్రబాబు సతీమణి శ్రీదేవి ఇటీవల మృతి చెందారు. శ్రీరామ్ నగర్ కాలనీలోని రవీంద్ర నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పాలసొసైటీ ఛైర్మన్ మధుసూదన్ రావు, మాజీ కౌన్సిలర్ శరవణ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండలంలో సిమెంటు రోడ్ల నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని డ్వామా సంచాలకులు సివి శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. మొత్తం 35 సిమెంట్ రోడ్లకు కోటి 70 లక్షలకు మూడు నెలల క్రితమే అనుమతి తీసుకుని 11 పనులకు 41 లక్షలు మాత్రమే ఇప్పటికి పూర్తి చేశారని, మిగతా 24 సిమెంట్ రోడ్లకు కోటీ 29 లక్షలు విలువగల పనులను ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు రోడ్ల నిర్మాణాలు చేపట్టబోయే వెండార్ తో మాట్లాడి పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా మూడు గోకులం షెడ్లు జనవరి 8వ తేదీ లోపు పూర్తి చేయాలని తెలిపారు.

28, 29తేదీల్లో వర్క్ షాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వైఖానస పాంచరాత్ర శైవాగమాలలో అర్చకత్వ శిక్షణ'అను అంశం పై ఈ నెల 28,29వ తేదీల్లో రెండు రోజుల పాటు వర్క్ షాప్ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ఆగమ విభాగాధిపతులు, డీన్ ప్రొఫెసర్ వేదాంతం విష్ణుభట్టాచార్యులు వెల్లడించారు. ఒక్కొక్క ఆగమంపై 20 మంది అర్చకులను రప్పించి వారికి శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ నిమిత్తం తమిళనాడు, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల పండితులను ఆహ్వానించి వారి ద్వారా అర్చన, సంకల్పం, ఉచ్చారణ, జ్యోతిష్యం, ఆగమం, మంత్ర పఠనం, ప్రయోగం, యోగ తదితర విషయాలపై ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

స్వప్నకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్రం విభాగ పరిశోధకురాలు పి స్వప్నకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం దామ్లా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె వాణిజ్య శాస్త్ర ఆచార్యులు ఎం రాజశేఖర్ మార్గదర్శకత్వంలో 'మార్కెటింగ్ స్ట్రాటజీస్ ఆన్ 7 పిసెస్ అఫ్ షాపింగ్ మాల్స్ ఇన్ ఇండియా – ఏ స్టడీ విత్ రిఫరెన్సె టూ బెంగుళూరు సిటీ' అనే అంశంపై పరిశోధనా గ్రంథం వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఇందుకు ఆమెకి డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు తెలిపారు. స్వప్న పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సు లలో అనేక పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈమె పలు జాతీయ అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో తన పరిశోధన వ్యాసాలను ప్రచురించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు, అన్న డాక్టర్ నారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగుల పింఛన్లను నెల్లూరు నుంచి వైద్య బృందం డాక్టర్ హరిప్రసాద్, రేణుక, ఆశ, ఎంపీడీవో రమేష్ బాబు. కలిసి పుత్తూరు మండలంలోని తడుకు పంచాయతీ, నేషనూరు, చిరు రాజుపాలెం, పంచాయతీల్లో ప్రత్యేక ప్రతిభావంతుల పింఛన్లు పొందుతున్న వారి ఇంటికి వెళ్లి. వికలత్వం సర్టిఫికెట్లను పరిశీలించారు. నివేదిక రూపంలో ప్రభుత్వానికి డాక్టర్లు పంపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు

ప్రజాశక్తి- ఏర్పేడు: బ్రాడ్ కామ్ వారి ఆర్థిక సాయంతో క్రై సంస్థ బెంగుళూరు, ప్రగతి సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని పల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏడు లక్షల రూపాయల వ్యయంతో స్టెమ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ శిరీష, ప్రభాకర్, హెడ్మాస్టర్ ఆనంద్ లు ఉన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనపరచాలి

-బిసి గురుకులాల డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులకు ఉన్న వారందరూ క్రీడారంగంలో ఉత్తమ ప్రతిభ కనపరచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు నిరంతర శ్రమ చేయాలని బీసీ గురుకులాల డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య విద్యార్థులకు సూచించారు. సోమవారం దొరవారిసత్రం బీసీ గురుకులంలో రెండు రోజులపాటు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు, షీల్డ్ లను బహూకరించారు.చక్కటి వాతావరణం, మంచి క్రీడా మైదానం ఉన్న దొరవారిసత్రం గురుకులంలో జోనల్ స్థాయి క్రీడలు నిర్వహించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

ఈఎస్ఐ సామర్థ్యం పెంపు హర్షణీయం

తిరుపతి సిటీ : తిరుపతి ఈ.ఎస్.ఐ హాస్పిటల్ 50 పడకల నుండి 100 పడకలు చేసిన సందర్భంగా బాలాజీ నర్సింగ్ కాలేజ్ అధినేత డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఇఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామ్ బాబును పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్‌బాబు మాట్లాడుతూ దాదాపు 6 లక్షల మంది కార్మికులు కలిగిన ఈఎస్ఐ పరిధిలో వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం కార్మికులకి ఎంతో అవసరమని, 24 గంటలు ఇక్కడ వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం 191 పోస్టులు త్వరలోనే భర్తీ చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జెస్సి గ్రేస్, విజయ కుమారి, బి విజయన్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం: ఇన్‌ఛార్జి విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి విసి ఆచార్య జెవి రమణ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని పశువైద్య, డెయిరీ టెక్నాలజీ, మత్స్య కళాశాలలకు సంబంధించిన 13వ అంతర్ కళాశాల సాంస్కృతిక, క్రీడా పోటీలను సోమవారం వర్సిటీ క్రీడా ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్ వి వెటర్నరీ విశ్వవిద్యాలయ ఇన్ఛార్జి వీసీ ఆచార్య రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుల ఒత్తిడి దూరం చేసుకోవాలంటే క్రీడల్లో పాల్గొనాలని తద్వారా మానసిక పరిపక్వత పొందాలని పిలుపు నిచ్చారు. మొదటిరోజు వాలీబాల్, సాఫ్ట్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల డీన్ ఆచార్య వీరబ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య జగదీశ రామయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్త దాన శిబిరం

పజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక పుత్తూరు రాస్ కార్యాలయంలో రాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం జయంతిని పురస్కరించుకొని ఎన్ టి ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో సోమవారం స్వచ్ఛంద రక్త దాన శిబిరం నిర్వహించారు. యాచకులు, ఏరియా ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. పలు సేవా కార్యక్రమాలు చేశారు. సిద్దార్థ కళాశాల, వెంకట పెరుమాళ్ కళాశాల విద్యార్థులు, ఆటో కార్మికులు, టిడిపి నాయకులు సుమారు 72 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు మాట్లాడుతూ మునిరత్నం చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. రాస్ సేవలను నియోజకవర్గంలో మరింత విస్తృత పరచాలని కోరారు. రాస్ ను ప్రస్తుతం వెంకట రత్నం ముందుకు నడిపిస్తూ మునిరత్నం ఆశయాలు సాధనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ, సహకారం అందిస్తుందన్నారు. అనంతరం రక్త దానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు, జ్యూస్ అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, శేఖర్, తేజ కమల, ఎన్‌టిఆర్ ట్రస్ట్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

సిఎస్ఇ విజయవంతం

జ్యోతి వెలిగించి సిఎస్ఇ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్విమ్స్ సిబ్బంది

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : స్విమ్స్ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సిఎస్ఇ) విజయవంతమమైందని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతి ప్రసాద్, ఫోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి రూపేష్ కుమార్ నాయక్, నర్సింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె వరలక్ష్మి, నాగనందిని సీనియర్ ట్యూటర్, డాక్టర్ ఎం భాగ్యలక్ష్మి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎస్ స్వర్ణ అసోసియేట్ ప్రొఫెసర్, సి ఉషాకిరణ్ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎం.శ్రీలత అసోసియేట్ ప్రొఫెసర్, డి.డి.నర్సింగ్ డాక్టర్ ప్రభావతి సంయుక్తంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఫోరెన్సిక్ నర్సింగ్ అనేది ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, చట్టపరమైన చర్యల మధ్య అనుసంధానం హింస, దుర్వినియోగం, ఏదైనా నేర కార్యకలాపాలకు సంబంధించి ఇది సహాయ పడుతుందని విద్యార్థులు శ్రద్ధగా అంత:కరణ శుద్ధితో పాటించాలని తెలిపారు. రోగుల వైద్య చట్టపరమైన అవసరాలకు సంబంధించి ఫోరెన్సిక్ నర్సులు ప్రత్యేక శిక్షణ పొందడం ద్వారా డిమాండ్ వుంటుందని నర్సింగ్ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉద్యోగ అవకాశాలు పొందవచకచని తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె.జ్యోతి ప్రసాద్ 'ఫోరెన్సిక్ సైన్స్ పరిచయం' అనే అంశంపై ఫోరెన్సిక్ సైన్స్ అనేది నేరాలను పరిశోధించడానికి లేదా న్యాయస్థానంలో సమర్పించబడే సాక్ష్యాలను పరిశీలించడానికి శాస్త్రీయ పద్ధతులు లేదా నైపుణ్యాన్ని ఉ పయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్స్ సైన్స్ వేలిముద్ర, డిఎన్ఎ విశ్లేషణ నుండి మానవ శాస్త్రం, వన్యప్రాణి ఫోరెన్సిక్ వరకు విభిన్న విభాగాలను కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విభాగం నుండి వి. నాగానందిని. సీనియర్ ట్యూటర్, నర్సింగ్, డాక్టర్ ఎం. భాగ్యలక్ష్మి అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నర్సింగ్, డాక్టర్ఎ స్. స్వర్ణ, సి. ఉషాకిరణ్, డాక్టర్ ఎం. శ్రీలత, పలు అంశాలపై పవర్ పాయింట్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, రెసిడెన్స్, నర్సింగ్ సిబ్బంది, ఎస్ పి ఎం సి డబ్ల్యూ, నర్సింగ్, ఫిజియోథెరపీ, అల్లైడ్ హెల్త్ సైన్స్ స్ విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ర్యాంకుల పంట

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎస్వీయూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన 2వ సెమిస్టరు డిగ్రీ ఫలితాలలో ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. పట్టణ, యూనివర్సిటీ స్థాయిలలో అన్నిగ్రూపులకు సంబంధించి అగ్ర స్థానాలను కైవసం చేసుకున్నట్టు కరెస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బిఎస్సీ భౌతిక శాస్త్ర విభాగంలో కే హర్షిత 8.92 పాయింట్లు, పి ఉపేంద్ర 8.55, కే తేన్మోలి 8.28, ఆర్ రవితేజ8.28, ఎస్ చైతన్య 8.28 పాయింట్లు సాధించారు. బిఎస్సీ సంఖ్యా శాస్త్ర విభాగంలో బి సుచిత్ర 9.21, పి హారిక 8.94, జీ తేజస్విని 8.11 పాయింట్లు, బిఎస్సీ బయోటెక్నాలజీలో కే పావని 9.01, కే లిఖిత 8.82, పి హసీఫా 8.59 పాయింట్లతో యూనివర్సిటీ స్థాయి లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాన్ని కైవసం చేసు కున్నారు. బీకామ్ సీఏ గ్రూపులో జే సింధు ప్రియా 8.68, పి చాముండేశ్వరి 8.68, ఇ రాజేశ్వరి 8.43, పి చరణ్ 8.08, పి గిరీష్ కుమార్ 8.08, ఎస్కే మసీరా తాజ్ 8.08 పాయింట్లతో సాధించి కళాశాలకు పేరు తీసుకొచ్చినట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు.

సీఆర్ రెడ్డి ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎస్వీయూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన 2వ సెమిస్టరు డిగ్రీ ఫలితాలలో స్థానిక సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బీఏ పొలిటికల్ సైన్స్ విభాగంలో పవన్ కల్యాన్ రెడ్డి 6.74 పాయింట్లు, జ్యోతిక 6.54, బీకామ్ లో కీర్తన 8.39, సూర్య దిక్ పతి 6.84. బిఎస్సీ బోటనీ విభాగంలో చెంచులక్ష్మి 6.65 గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు కరస్పాండెంట్ సి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ప్రిన్సిపాల్ యశోద పాల్గొన్నారు.

శ్మశాన భూమిని రక్షించాలి

సిద్దవరం గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి -కోట : దురాక్రమణకు గురైన శ్మశాన భూమిని రక్షించాలని సిద్దవరం గ్రామస్తులు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్లకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని కేశవరం పంచాయతీ పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సిద్దవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఇంగిలాల రామయ్య, టిడిపి నాయకులు వాటంబేటీ.చంగల్ రాయుడు, పిండి.వెంకట కృష్ణయ్య,ఆర్. నాగరాజు లు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సిద్దవరం నాయకులు మాట్లాడుతూ సిద్దవరం పంచాయతీ దళితవాడలో ఉన్న 39 సర్వే నెంబర్ లో 4 ఎకరాలు శ్మశాన భూమిని ఆక్రమణ నుండి కాపాడాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంగిలాల రామయ్య, టిడిపి నాయకులు వాటంబేటీ చంగల్ రాయుడు, పిండి వెంకట కృష్ణయ్య, ఆర్ నాగరాజు ఉన్నారు.

ఎర్రచందనం విక్రయాలకు అనుమతివ్వండి

టింబర్ డిపో నిర్వాహకుల విన్నపం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వ్యవసాయ క్షేత్రాల్లో పెంచిన ఎర్రచందనం దుంగలను రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ఎర్రచందనం దుంగలను విలువ ఆధారిత వస్తువులుగా తయారు చేసి, విక్రయించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని టింబర్ డిపోల అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అటవీశాఖ అధికారులను కోరి విజ్ఞప్తి చేశారు. తిరుపతి కరకంబాడి మార్గంలోని అటవీ శాఖ బయోట్రిమ్ కార్యాలయంలో ఈ మేరకు సోమవారం తిరుపతి సర్కిల్ సీసీఎఫ్ సెల్వం, డిఎఫ్వో వివేక్, స్టేట్ సిల్వకల్చరిస్ట్ నరేందిరన్ ఆధ్వర్యంలో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల పరిధిలోని టింబర్ డిపోల అసోసియేషన్ల ప్రతినిధులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు పలు డిమాండ్లను అధికారులకు వివరించారు. ఎర్రచందనం తోటలను పెంచుతున్న రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసే దుంగలను అమ్ముకోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ పరిస్థితులలో రైతులు కూడా ఎర్రచందనం చెట్లు పెంచడానికి సుముఖత చూపడం లేదన్నారు. దుంగలను హ్యాండీక్రాఫ్ట్ పరికరాలుగా, ఫర్నీచరుగా విక్రయించుకునే అవకాశం కల్పిస్తే దేశీయంగానూ ఎర్రచందనం దుంగలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. అలానే తిరుపతి, తిరుమలలోని ప్రధాన కూడళ్ల వద్ద ఔట్‌లెట్లను ఏర్పాటు చేసుకుంటే ఎర్రచందనం దుంగల వస్తువులను విక్రయించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. విదేశాల్లోనూ ఎర్రచందనం దుంగలను విక్రయించుకునేలా డీజీఎఫ్టీ(డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్) అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అటు విశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై అధికారులు మాట్లాడుతూ సమావేశంలో టింబర్ డిపోల ప్రతినిధులు లేవనెత్తిన డిమాండ్లను, ప్రతిపాధనలను పీసీసీఎఫ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలానే ఈ నెల 9న పీసీసీఎఫ్ ఆధ్వర్యంలో మరో సమావేశం నిర్వహించనున్నామని, అందులోనూ సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని సూచించారు.

వ్యక్తిత్వ నిర్మాణమే ప్రగతికి సోపానం: జెసిఐ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వ్యక్తిత్వ నిర్మాణమే ప్రగతికి సోపానమని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) జాతీయ అధ్యక్షుడు అంకుర్ జున్ వాలా పేర్కొన్నారు. సోమవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో రెండు రాష్ట్రాల జెసిఐ చాప్టర్ అధ్యక్షుల మూడు రోజుల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. చదువుతో పాటుగా సామర్థ్యాలు, నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. సామాజిక స్పృహ, జాతీయ భావంతో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ ఉపాధ్యక్షుడు సుమిత్ గోయల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జోన్ జెసిఐ అధ్యక్షులు శేషసాయి, మూడు జోన్ ల అధ్యక్షులు సంతోష్, చతుర్వేది, భరత్, జాతీయ నేతలు జీఎల్ మనోహర్ పాల్గొన్నారు.

'ఇన్‌ఛార్జి కమిషనర్ క్షమాపణ చెప్పాలి '

ప్రజాశక్తి- వెంకటగిరి: నానా దుర్భాషలాడిన ఇన్‌ఛార్జి కమిషనర్ క్షమాపణ చెప్పాలని, జీతాలు చెల్లించి పండుగ గడపాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు సోమవారం వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ 'జీతాలు ఇవ్వండి.. పండుగ గడపండి..' అని అడిగేందుకు కార్మికులు వెళితే దుర్భాషలాడిన ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీధర్ మున్సిపల్ కార్మికులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్థాయిలో ఉండి బూతులు మాట్లాడడం సరి కాదన్నారు. ఆఫ్కాస్ సిబ్బందికి , డైలీ వేజెస్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించి పండుగ గడపాలన్నారు. కమిషనర్ క్షమాపణ చెప్పేవరకు, జీతాలు చెల్లించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయకులు ఎం రమణ,పట్టణ అధ్యక్షులు టిసుబ్బయ్య ఉపాధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం కార్యదర్శి ఎస్ ప్రసాద్ జాయింట్ సెక్రటరీ పెంచలయ్య ఉపకోశాధికారి హరిబాబు కమిటీ సభ్యులు ఇందరమ్మ మాధురి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని గొల్లపల్లిలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వాసవి ఐ కేర్. కంటి, మోకాలు నొప్పులు, గుండె కు సంబంధించిన వైద్య శిబిరం గొల్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూలులో మంగళవారం ఉదయం 9 నుంచి ఒక గంట వరకు నిర్వహించనున్నట్లు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ కోనేటి రవిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పద్మశాలి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, ఇంటర్నేషనల్ ఎలక్ట్రిక్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు భారతి. వాసవి ఐ హాస్పిటల్ మాధవి, రిచెల్ హాస్పిటల్ పాల్గొంటారు. వైద్య శిబిరంలో ఎముకలు, గుండె నిపుణులు, న్యూరాలజీ సంబంధించిన వైద్య బృందం రానుంది. సంబంధిత వ్యాధులు ఉన్న వారు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు.

కత్తి అంకమ్మకు నివాళి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బీఎన్ కండ్రిగ మండలం జంబుగోళంలో మాజీ సింగిల్ విండో మెంబర్ కత్తి అంకమ్మ మృతి చెందడంతో సిపిఐ నాయకులు ఆమెకు సోమవారం నివాళులర్పించారు. ఆమె కుమారుడు కత్తి ధర్మయ్య, కత్తి రవిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు , జిల్లా కార్యదర్శి పి మురళీ , జిల్లా కార్యవర్గ సభ్యులు సీను పెంచలయ్య, కె రాధాకృష్ణ, జె విశ్వనాథ్, జనమాల గురవయ్య , బండి చలపతి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఆరోగ్య భద్రతే టీటీడీ ప్రథమ లక్ష్యం

- హోటల్ వ్యాపారులకు అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆదేశం

ప్రజాశక్తి - తిరుమల: తిరుమలకు వచ్చే యాత్రికుల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించడం టీటీడీ ప్రథమ లక్ష్యమని, తిరుమలలోని హోటళ్ల యజమానులు, భక్తులకు ఆహారాన్ని అందించడంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో సోమవారం సాయంత్రం హోటల్ యజమానులతో అదనపు ఈవో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలలోని అన్ని హోటళ్లు, తినుబండార కేంద్రాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు భక్తుల ఆరోగ్య భద్రత అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య విధానాలను పాటించడం వంటివి తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఎస్టేట్ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో హెల్త్ ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, విజిలెన్స్ రామకుమార్, సురేంద్ర, తిరుమలలోని పలు తినుబండార కేంద్రాల యజమానులు, ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలి: సిపిఐ

ప్రజాశక్తి - తడ: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డిఒ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమాలు ఉద్దేశించి వారు మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, నూతన గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు నిధులు లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు, సిపిఐ సీనియర్ నాయకులు పార్థసారథి, మోదుగుల రమణయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE 4th ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT: KADAPA
O.S.No.621 of 2023

Between:
1. Seelamsetty Venkata Krishna Vithal
2. Seelamsetty Pandu Ranga Vithal
3. Seelamsetty Akkaiah.
...Plaintiffs

And

1. Smt. Komirisetty Venkata Rangamma, Wife of Komirisetty Govindaiah, aged about 72 years, Hindu, Home maker, resident of H.No.6-2-129, 3rd floor, Manchalaveedi, Tirupathi, A.P-517507.
2. Komirisetty Gangaiah, Son of Komirisetty Govindaiah, aged about 36 years, Hindu, occupation, resident of D.No.1-1-2/A2, Opp. to Pancha mukhanjaneya Swamy Temple, Beri Veedi, Gandhi Road, Tirupathi, A.P -517501.
...Defendants

SUIT SUMMON TO DEFENDANTS
Please take summons that the plaintiffs have filed the above suit against you for partition and separate possession of their share in respect of the plaint schedule property and for permanent injunction and the suit stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 04.02.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

I.A.No.224 of 2023 in O.S.No.621 of 2023
NOTICE TO RESPONDENTS-DEFENDANTS
Please take notices that the petitioners/plaintiffs have filed the above I.A. against you for temporary injunction and it stands posted for your appearance either personally or through an advocate at 10.30 A.M. on 04.02.2025 before the said court and if you fail to appear, the matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A., B.L.,
Advocate for the Petitioners-Plaintiffs,
KADAPA. Cell: 8500271919.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE: SATHYAVEDU.
O.S.No: 77/2023
State Bank of India, Varadaiapalem Branch
Rep. by it B.M, ...Plaintiff
Vs
K. Dhananjayulu ....Defendant.

Summons to Defendant
To
K. Dhananjayulu,
S/o Ramakrishnama Naidu,
N.T.R.Nagar, Pandur Post,
Varadaiahpalem Mandal.
The Plaintiff filed the above Suit against the Defendant for recovery of loan amount of Rs. 1,79,702/- and above Suit is posted to 09-01-2025 for the appearance of you at 10.30.A.M. Please appear before the above court on 09-01-2025 either in person or through counsel, otherwise the matter will be decided exparte.
By the order of the Hon'ble court
D. Balakrishna Reddy, B.com, B.L.,
Advocate for the plaintiff.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE: SATHYAVEDU.
O.S.No: 29/2024
State Bank of India, Varadaiapalem Branch
Rep. by it B.M, ...Plaintiff
Vs
Punapu Balasubramanyam
@ S. Balasubramanya ....Defendant.

Summons to Respondents/ Defendants
To Punapu Balasubramanyam
@ S.Balasubramanyam S/o Sudaraiah,
Vengareddy Kandriga village,Pandur Post,
Varadaiahpalem Mandal.
The Plaintiff filed the above Suit against the Defendant for recovery of loan amount of Rs. 1,45,441/- and above Suit is posted to 09-01-2025 for the appearance of you at 10.30.A.M. Please appear before the above court on 09-01-2025 either in person or through counsel, otherwise the matter will be decided exparte.
By the order of the Hon'ble court
D. Balakrishna Reddy, B.com, B.L.,
Advocate for the plaintiff.